ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.11.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ ను క్షయ రహిత దేశంగా నిలిపేందుకు ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి కొనసాగిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. జమ్మూ కాశ్మీర్ లో శ్రీనగర్ లో ఆదివారం మార్కెట్ లో జరిగిన బాంబు పేలుడులో 10 మంది గాయపడ్డారు.
3. ఈ ఖరీఫ్ సీజన్లో ఇంత వరకు 19,800 కోట్ల రూపాయలు విలువ చేసే వరి కొనుగోలు జరిగిందనీ, 4 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగిందనీ ఆహార మంత్రిత్వ శాఖ తెలియచేసింది.
4. ముంబై టెస్ట్ లో భారత్ ను ఓడించి న్యూజీల్యాండ్ మూడు మ్యాచ్ ల సీరీస్ ని 3-0 తేడాతో కైవసం చేసుకుంది.

**PM-TB DECLINE** భారత్ ను క్షయ రహిత దేశంగా నిలిపేందుకు ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి కొనసాగిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. మన దేశంలో క్షయ వ్యాధు కేసుల సంఖ్య తగ్గడం అనేది ప్రభుత్వం తీసుకుంటున్న సృజనాత్మకమైన చర్యలకు ఫలితమేనని ఆయన అన్నారు . సోషల్ మీడియాలో ఈ విషయం ప్రస్తావిస్తూ ఆయన ఒక సమిష్టి స్ఫూర్తితో ప్రభుత్వం క్షయరహిత భారత దిశగా కృషి చేస్తుందని చెప్పారు . ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ వెలువరించిన తాజా గణాంకాల ప్రకారం భారత్ లో 2015 నుంచి 2023 సంవత్సరాల మధ్య క్షయ వ్యాధి కేసుల సంఖ్యలో 17.7% మేరకు తగ్గుదల కనిపించింది. భౌగోళికంగా 8.3% మేరకు కొత్త కేసుల నమోదు తగ్గగా మనదేశంలో అంతకంటే రెట్టింపు కంటే ఎక్కువగా ఈ కేసుల నమోదులో తగ్గుదల కనిపించింది. నిన్న ఈ విషయం

తెలియజేస్తూ ఆరోగ్య మంత్రి JP నడ్డ క్షయ వ్యాధి సంరక్షణ నియంత్రణ విషయంలో మన దేశం ఒక పరివర్తనాత్మకమైన వైఖరి అవలంబిస్తుందని జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని మరింతగా విస్తరించి బలోపేతం చేశామని చెప్పారు. నిక్షయ్ యోజన వంటి పోషకాహార కార్యక్రమాలను కూడా ప్రారంభించినట్లు ఆరోగ్య మంత్రి చెప్పారు.

NSD

**EVE JAISHANKAR-AUSTRALIA SINGAPORE:** ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాల్లో ఆరు రోజుల పాటు పర్యటించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ఈరోజు బ్రిస్బేన్ చేరుకున్నారు. తన పర్యటన సందర్భంగా ఆయన బ్రిస్బేన్ లో ఆస్ట్రేలియాలో భారత్ నాలుగవ కాన్సులేట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్ని వాంగ్ తో కలసి ఆయన 15వ విదేశాంగ మంత్రుల చర్చలను ప్రారంభిస్తారు. ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనంలో జరిగే రెండవ రయిసిన డౌన్ అండర్ సమావేశంలో విదేశాంగ మంత్రి ముఖ్య ఉపన్యాసం చేస్తారు . ఆస్ట్రేలియా నాయకత్వం పార్లమెంటరీ వేత్తలు భారతీయ సంతతికి చెందినవారు, ప్రవాస భారతీయులు , వాణిజ్యా దిగ్గజాలు, మీడియా , మేధో మధన సంస్థల ప్రతినిధులతో కూడా ఆయన చర్చలు జరపనున్నారు . ఈనెల 8వ తేదీన డాక్టర్ జయశంకర్ సింగపూర్ కి వెళ్లి ఆసియన్ భారత్ నెట్వర్క్ ఆఫ్ థింక్ ట్యాంక్స్ ఎనిమిదవ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

NSD

**REV. J&K – EXPLOSION:** జమ్ము కాశ్మీర్ లోని శ్రీనగర్లో ఈ మధ్యాహ్నం ఆదివారం మార్కెట్లో జరిగిన బాంబు పేలుళ్లు కనీసం 10 మంది తీవ్రంగా గాయపడ్డారు . ఆకాశవాణి శ్రీనగర్ కేంద్రం వెలుపల ఏర్పాటైన ఆదివారం మార్కెట్లో గ్రెనేడ్ పేలుడు జరిగిందని ఆకాశవాణి విలేఖరి తెలియచేస్తున్నారు. ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న వారు ఆ ప్రాంతంలో భద్రతా దళాలకు చెందిన వాహనంపై గ్రెనేడ్వి సరగా అది గురితప్పి రోడ్డుపై పేలడంతో కనీసం పదిమంది పౌరులు గాయపడ్డారు . శ్రీనగర్ ఆదివారం మార్కెట్లో పెద్ద సంఖ్యలో శీతాకాలం

షాపింగ్ కోసం ప్రజలు గుమిగుడారని పోలీసులు చెప్పా . ఆ ప్రాంతాన్ని పూర్తిగా దిగ్బంధనం చేసిన పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు . పరిస్థితి గురించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, పోలీస్ డైరెక్టర్ జనరల్ నళిన్ ప్రభాత్ , ఉన్నత అధికారులతోనూ చర్చించారు . ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద శక్తులను అనుమతించబోదని అంటూ లెఫ్టినెంట్ గవర్నర్ పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపేవారు భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుందని ఆయన చెప్పారు. మరోపక్క కాశ్మీర్ లోయలో హిజ్బుల్ ముజాహిద్దీన్ కి చెందిన ఒక ఉగ్రవాదిని పుల్వామా జిల్లాలో భద్రత దళాలు అరెస్టు చేశాయి . పోలీసులు రాష్ట్రీయ రైఫిల్స్ కేంద్ర రిజర్వు పోలీస్ దళానికి చెందిన సంయుక్త బృందం పుల్వామాలో ఈ అరెస్టు జరిపినట్లు పోలీసులు తెలియజేశారు . భారీ మొత్తంలో ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నారు.

NSD

## JHARKHAND-AMIT SHAH

జార్ఖండ్ శాసనసభ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ఎన్నికల మేనిఫెస్టో సంకల్ప పత్రను పార్టీ సీనియర్ నాయకుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు రాంచీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే జార్ఖండ్లో ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని , అయితే గిరిజనుల మాత్రం ఈ పౌరస్మృతి పరిధి వెలుపలే ఉంటారని చెప్పారు . సంతాల్ పరగణ ప్రాంతాల్లో బంగ్లాదేశ్ నుంచి చొరబాటు నిరోధించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ చొరబాట్ల వల్ల రాష్ట్రంలో జనాభా స్వరూపం మారిపోయిందని ఆయన అన్నారు. గిరిజన మహిళలను వివాహమాడి ఈ చొరబాటు దారులు భూమిని గిరిజనుల నుంచి గుంజుకున్నారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వచ్చిన తరువాత గిరిజనుల భూములను వారికి మొత్తం తిరిగి ఇస్తారని చెప్పారు కింద రాష్ట్రంలో ప్రతి మహిళకి నెలకి 2100 వేతనం ఇస్తారని కూడా ఆయన తెలియజేశారు.

NSD

**FPIs** విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు అక్టోబర్ మాసంలో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి 90 వేల కోట్ల రూపాయలకు పైగా విలువచేసే షేర్లను ఉపసంహరించారు . దేశీయ మార్కెట్లలో ఒడి దుడుకులు మూలంగా చైనా మార్కెట్ పటిష్టంగా ఉండడంతో ఈ ఔట్ఫ్లో జరిగిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో విదేశీ సంస్థ గత పెట్టుబడిదారులు తొమ్మిది నెలల్లోనే అత్యధికంగా 57,700 కోట్ల రూపాయల ఈక్విటీ పెట్టుబడులు పెట్టారు. భూ రాజకీయ పరిణామాలు వడ్డీ రేట్లలో భవిష్య దిశ చైనా అర్థవ్యవస్థలో ప్రగతి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాలు మొదలైనవి మన ఈక్విటీ మార్కెట్లలో విదేశీ పెట్టుబడులపై ప్రభావం చూపుతాయని నిపుణులు అంటున్నారు.

NSD

**REV. PADDY-PROCUREMENT:** ఇంత వరకు 90 లక్షల టన్నులకు పైగా వరి ధాన్యం మార్కెట్లకు చేరుకుందని ప్రభుత్వం ఈరోజు తెలియజేసింది. వాటిల్లో 85 లక్షల టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే ప్రభుత్వ రాష్ట్ర సంస్థలు , భారత ఆహార సంస్థ పంజాబ్లో కొనుగోలు చేశాయి, క్వింటల్ కు 2,320 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర చెల్లించి వరి కొనుగోలు చేస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. గ్రేడ్ ఏ బడికి ప్రభుత్వం ఈ కనీస మద్దతు ధర నిర్దేశించిందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో ప్రభుత్వం 19,800 కోట్ల రూపాయలు విలువ చేసే ధాన్యం కొనుగోలు చేయగా 4 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగింది . అక్టోబర్ ఒకటో తేదీన పంజాబ్లో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కి సంబంధించి వరి కొనుగోళ్లు ప్రారంభం కాగా 2927 ఎంపిక చేసిన మార్కెట్లు తాత్కాలిక యార్డుల్లో రాష్ట్రవ్యాప్తంగా వరి కొనుగోలు జరుగుతున్నాయి. ఈనెల 30వ తేదీ వరకు కొనసాగే ఈ మార్కెటింగ్ సీజన్లో 185 లక్షల టన్నుల మేరకు వరి కొనుగోలు జరపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది.

NSD

**GRAP-AIR POLLUTION:** ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతంలో అక్టోబర్ 15 - 31 తేదీల మధ్య పొల్యూషన్ అండర్ కంట్రోల్ పియుసి సర్టిఫికెట్ లేని కారణంగా 54 వేల వాహనాలకు చలాన్ విధించినట్లు ప్రభుత్వం ఈరోజు చెప్పింది. గ్రేడ్ రెస్పాన్స్ కార్యాచరణ కాలుష్య నియంత్రణ ప్రణాళికలో ఒకటి రెండు దశల కింద కాలుష్య నియంత్రణ కోసం ఆ ప్రాంతంలో నివారణ చర్యలు చేపట్టినట్లు పర్యావరణ మంత్రిత్వ శాఖ చెప్పింది. 15 రోజుల కాలంలో 3900 కాలం చెల్లిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. భవన నిర్మాణం కూల్చివేత స్థలాల్లో నిబంధనలను ఉల్లంఘించిన 597 సంస్థలకు పర్యావరణ పరిహార జరిమానా విధించారు. 56 అటువంటి సైట్లను మూసి వేయవలసిందిగా ఆదేశించారు. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు అనేక చోట్ల రోడ్డుపై నీళ్లు చల్లడం రోడ్లను పదే పదే శుభ్రం చేయడం మొదలైనవి చర్యలు చేపడుతున్నారని ఆకాశవాణి విలేఖరి తెలియచేస్తున్నారు.

NSD

**RAILWAYS SPECIAL TRAINS:** పండుగ రద్దీ ఎదుర్కొనేందుకు భారత రైల్వేలుఈ సీజన్లో 7,500 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నాయి . ఈరోజు ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతాన్నించి 20 పండుగ స్పెషల్ రైళ్లు బయలుదేరుతున్నాయి . వీటిలో దర్భంగా , బడావుని , పాట్నా , కాట్రా ,ముజఫర్పూర్ ,బలియా, కామాఖ్య ,ఆజం గడ్ వెళ్లే రైలు ఉన్నాయి . ప్రతి ఏడాది రైల్వే శాఖ లక్షలాది మంది ప్రయాణికుల సౌకర్యం కోసం పండుగ సీజన్లో ప్రత్యేక రైలు నడుపుతుంది ఈ ఏడాది 2008 ప్రత్యేక రైళ్ళను అదనంగా నడుపుతున్నారు.

NSD

**ISRAEL- HEZBOLLAH OPERATIVE:** ఉత్తర లెబనాన్ లో జరిపిన దాడి సందర్భంగా ఇజ్రాయిల్ ప్రత్యేక దళాలు సీనియర్ నాయకుడు ఒకరిని పట్టుకున్నాయి . ఇజ్రాయెల శయే టెట్ 13 దళానికి చెందిన సిబ్బంది బీరూట్ కి 30 కిలోమీటర్లు ఉత్తరంగా ఈ దాడి జరిపినట్లు ఇజ్రాయిల్ సైన్యం తెలియచేసింది. ఈమాద్ అంహాజ్ అనే ఈ హిస్బుల్లా ఉగ్రవాది ఆ సంస్థకు చెందిన నౌక సముద్ర కార్యకలాపాలకు అధిపతి అని అతడిని ఇజ్రాయెల్త భూభాగానికి

రలించమని ఇజ్రాయిల్ రక్షణ దళాలు తెలియజే శాయి. తమ సైనిక గూఢా చర్య విభాగం అతన్ని ప్రశ్నిస్తోందని ఇజ్రాయిల్ రక్షణ దళాలు వెల్లడించాయి. పై తెత్ 13 అనేది వ్యూహాత్మకంగా అతి ముఖ్యమైన మిషన్లను యుక్త సమయన్లో శత్రువు భాగంలో రహస్యంగా నిర్వహిస్తూ ఉంటుంది.

NSD

**REV IND NZ TEST:** భారత్ న్యూజిలాండ్ జట మధ్య ముంబైలో జరిగిన చివరి టెస్టులో న్యూజిలాండ్ భారత్ ను ఈరోజు 25 పరుగుల తేడాతో ఓడించి మూడు మ్యాచ్ల సిరీస్ ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. 147 పరుగుల విజయ లక్ష్యాన్ని చేదించే ప్రయత్నంలో భారత జట్టు 121 పరుగులకే ఆల్ అవుట్ అయింది . ఇవాళ ఆట మూడవ రోజున భారత్ 21 పరుగులకే నాలుగు వకెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ 11 పరుగులు చేయగా, శుభ్ మన్ గిల్, విరాట్ కోహ్లీ చెరో పరుగు చేశారు. 1955 తర్వాత న్యూజిలాండ్ భారత్లో టెస్ట్ సీరియస్ గెలవడం ఇదే మొదటిసారి . కాక భారత్ 12 సంవత్సరాల తర్వాత సొంత గడ్డపైన టెస్ట్ క్రికెట్ సిరీస్లో పరాజయం పాలైంది.

NSD

**PM-TB DECLINE**

Prime Minister Narendra Modi today said that decline in tuberculosis incidence is an outcome of India's dedicated and innovative efforts. Commending the country's progress, Mr Modi said in a social media post that through a collective spirit, the government will keep working towards a TB-free India. He added that the government remained steadfast in commitment to creating a TB-free India. According to the World Health Organization (WHO) India has recorded a decline of 17.7 percent in TB incidence from 2015 to 2023. This rate is more than double the global decline of 8.3 per cent. Sharing the information in social media post yesterday, Health Minister JP Nadda emphasised that ṭhis acknowledgment reflects India's transformative approach to TB care and control. He mentioned that the government has expanded and strengthened the National TB Elimination Programme by taking key initiatives such as the Ni-Kshay Poshan Yojana to provide essential nutritional support to TB

patients.

**EVE JAISHANKAR-AUSTRALIA SINGAPORE:** External Affairs Minister Dr. S. Jaishankar reached Brisbane today on a six day visit to Australia and Singapore. During the visit, Dr Jaishankar will inaugurate India's 4th consulate in Australia in Brisbane. He will also co-chair the 15th Foreign Ministers' Framework Dialogue with his Australian counterpart Penny Wong in Canberra. The External Affairs Minister will deliver the keynote address at the inaugural session of the 2nd Raisina Down Under to be held in the Australian Parliament House. He is also scheduled to have interactions with Australian leadership, parliamentarians, members of the Indian diaspora, business community, media and think tanks. On the second leg of the visit, Dr Jaishankar will travel to Singapore for an official visit on 8th of this month, during which he will address the 8th Roundtable of ASEAN - India Network of Think Tanks. He will also meet the leadership of Singapore to review the close partnership between the two countries and explore avenues to further enhance the bilateral relationship.

**REV. J&K – EXPLOSION:** In the Kashmir Valley, at least ten civilians sustained injuries in a grenade explosion at Sunday market outside the office of Akashwani Srinagar this afternoon. As per reports, suspected terrorists lobbed a grenade at security forces vehicle at TRC crossing which missed the intended target and exploded on road causing injuries to atleast ten civilians. The Sunday market in Srinagar witnesses huge rush as people in large numbers visit the market for winter shopping. Police have cordoned off the area and launched a massive search operation to nab the attackers responsible for the terror crime. Meanwhile, Lieutenant Governor Manoj Sinha spoke to DGP Nalin Prabhat and senior officials of the security agencies on grenade attack in Srinagar. He directed the security officials for an effective and forceful response to punish the terrorists and their associates. He reaffirmed the government's resolve not to allow terrorist elements to succeed in their nefarious designs. The Lieutenant Governor said terrorists targeting our citizens will have to pay a very heavy price for their actions. He told the senior security officials that they have full freedom to crush terror outfits and leave no stone unturned to complete this mission. Mr Sinha wished speedy recovery of those injured and has asked the district administration to extend all possible assistance.

**TERRORIST ARRESTED:** In the Kashmir Valley, Police alongwith security forces have arrested a hardcore terrorist associate linked with banned terror outfit Hizbul Mujahideen in south Kashmir's Pulwama district. Police said, a joint team of Police, Rashtriya Rifles and CRPF arrested the terrorist associate from Dangerpora Pulwama. The joint team of forces raided his shop and recovered hidden arms and ammunition.

**JHARKHAND-AMIT SHAH**

Senior BJP leader and Union Home Minister Amit Shah released the party's manifesto - Sankalp Patra for Jharkhand Assembly elections in Ranchi today. Addressing on this occasion Mr Shah said if BJP is voted to power Uniform Civil Code (UCC) will be implemented in the Jharkhand but tribal will be out of purview of UCC. He said rule will be framed to check Bangladeshi infiltration from Santhal Pargana areas as it has changed the demography of the state. Mr Shah said infiltrators have snatched land from tribals after marrying tribal women. Union Home Minister said after making law, land of tribals will be returned with retrospective effect. Mr Shah said each woman in the state will be given two thousand one hundred rupees per month under the "Gogo-Didi" Yojana. All families will be provided an LPG cylinder at a cost of five hundred rupees, and two free cylinders will be given on the occasion of Deepawali and Rakshabandhan. Unemployed graduate and postgraduate youths will receive two thousand rupees per month for two years. He said, five lakh employment opportunities will be provided within five years. Two lakh eighty-seven thousand government vacant posts will be filled in a timely manner.

**FPIs**Foreign investors turned net sellers in October, withdrawing shares worth over 94,000 crore rupees in the month owing to high valuations in domestic markets and the strong performance of the Chinese market. This outflow comes after a nine-month high investment of over 57,700 in September this year by the FPIs. Earlier, they had withdrawn over 61,000 crore rupees from the shares in March 2020. Data with the depositories showed that overall, FPIs have been net buyers in 2024, except for January, April, May and October. Looking ahead, global factors such as geopolitical developments, future direction of interest rates, progress in Chinese economy and results of the US Presidential Polls will play a crucial role in determining the flow of foreign investments into the Indian equity markets, according to experts.

**REV. PADDY-PROCUREMENT:** The government today said that over 90 lakh tonnes of paddy have arrived in the mandis. Out of this over 85 lakh tonnes were procured by state agencies and the Food Corporation of India (FCI) in Punjab. The Ministry of Consumer Affairs, Food, and Public Distribution said, the paddy is being purchased at Minimum Support Price of 2320 rupees **per quintal** as decided by the government for Grade 'A' paddy. The total paddy purchased by Government till date in the current Kharif Marketing Season (KMS) amounts to 19,800 crore rupees and it has benefitted 4 lakh farmers. The procurement of paddy for KMS 2024-25 commenced in Punjab from 1st October and 2927 designated mandis and temporary yards are operational throughout the State for smooth procurement from the farmers. Central Government has fixed an estimated target of 185 lakh tonnes for paddy procurement for the ongoing marketing season which will continue till 30th November.

**GRAP-AIR POLLUTION:** The government today said that a total of 54 thousand vehicles have been challaned for non-possession of pollution under control (PUC) certificate in Delhi-NCR from 15th to 31st of October. Environment Ministry said that a range of preventive and remedial measures under Stages I and II of GRAP were initiated to abate air pollution in the region. Around 3900 overaged vehicles were impounded across NCR during this period. Environmental Compensation (EC) has been imposed on 597 non-complying construction and demolition sites. Orders for closure have been issued for 56 such sites. ***To control the dust pollution at its source, Mechanical Road Sweeping Machines, Water Sprinklers and Anti-Smog Guns were deployed across Delhi-NCR. A GRAP Monitoring Control Room has been set up in the Commission for Air Quality Management since 15th of last month. A dedicated WhatsApp group has been created for smooth flow of information between the Control Room and concerned Nodal Officers of States. Intensive inspections were carried out for illegal dumping sites across NCR and necessary action taken against illegal sites. Efforts by the concerned agencies responsible for control of air pollution in Delhi-NCR will be further intensified during the GRAP period as per the prevailing situation.***

**RAILWAYS SPECIAL TRAINS:** Indian Railways is running seven

thousand five hundred special trains across the country to meet the festival season rush. Today around 20 festival special trains originating from Delhi-NCR have departed or will depart from Delhi to various parts of the country. These include special trains to Darbangha, Barauni, Patna, Katra, Muzaffarpur, Balia, Kamakhya, and Azamgarh. Every year, Railways run special trains during the festive season to facilitate the travel of lakhs of passengers. This year there has been a notable increase of two thousand 800 special trains compared to the previous year. Last year, around four thousand 500 special trains operated during this season.

**ISRAEL- HEZBOLLAH OPERATIVE:** Israeli special forces have captured a senior Hezbollah operative during an amphibious raid in northern Lebanon. Members of Israel's elite Shayetet 13 conducted the operation in Batroun, approximately 30 kilometers north of Beirut. The operative, identified by Israeli sources as Imad Amhaz, who allegedly oversees Hezbollah's naval operations, was successfully transported back to Israeli territory. Israeli Defence Forces (IDF) confirmed that the captured operative is currently being interrogated by their military intelligence unit. Operating from the Atlit naval base on Israel's northern Mediterranean coast, Shayetet 13 is known for conducting strategic sabotage missions behind enemy lines during wartime. Lebanese military officials corroborated the incident, confirming that Israeli naval forces landed in Batroun and captured a Lebanese citizen.

**REV IND NZ TEST:** In cricket, New Zealand defeated India by 25 runs in Mumbai Test clinching the series 3-nil. At Wankhede Stadium in Mumbai, chasing a target of 147 runs, India crumbled to 121 all out. Despite a fightback, India lost their last four wickets for just 21 runs on day third of the match. New Zealand's Ajaz Patel was the architect of India’s downfall, claiming four crucial wickets. The Indian innings faltered early when skipper Rohit Sharma fell for just 11, followed by the dismissals of Shubman Gill and Virat Kohli for 1 each. Earlier, New Zealand concluded their two innings with scores of 235 runs and 174 runs. Hosts scored 263 runs in their first innings. This series victory for New Zealand marks their first Test series win in India since 1955, ending India’s 18 Test series unbeaten streak at home. This is India's first Test series loss at home in 12 years.